తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 213 | మంగళవారం 24–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


## మహిళలను కోటీశ్వరులుగా తయారు చేస్తాం..



- ఇదే ప్రజాప్రభుత్వం లక్ష్యం
- ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తాం
- వారిని కోటీశ్వరులుగా తయారు చేస్తాం
- ఇదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి.

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తామని.. వారిని కోటీశ్వరులుగా తయారు చేస్తామని.. ఇదే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున శిల్పారామం దగ్గర డ్వాక్రా మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన మహిళా శక్తి బజారును ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించామన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ దస్పల్లా హోటల్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా 31వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు.ఈ ఏడాది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు రూ. 20 వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాలను మహిళలకు ఇచ్చి కోటీశ్వరులుగా తయారు చేస్తామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని ప్రభుత్వం మహిళలకు ఇస్తుందన్నారు. పెట్టుబడికి బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తుందని వెల్లడించారు. అంబానీ, అదానీలనే కాకుండా సోలార్ పవర్ ప్రాజెక్టు

మిగతా 2లో

## ఇక అల్లు అర్జున్‌ను వదిలేయండి..

- ఎవరూ మాట్లాడవద్దంటూ మంత్రులకు, పార్టీ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు
- మీడియా సమావేశాలు, టీవీ చర్చల్లో మాట్లాడకూడదని స్పష్టీకరణ
- పార్టీ నేతలు మాట్లాడకుండా చూడాలని పీసీసీకి సూచన
- విచారణ నేపథ్యంలో లీగల్ టీంతో అల్లు అర్జున్ భేటీ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లు అర్జున్ వ్యవహారంలో ఎవరూ ఏమీ మాట్లాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు.మీడియా సమావేశాలు, టీవీ చర్చల్లో కూడా అల్లు అర్జున్ వ్యవహారంపై పార్టీకి చెందిన నేతలు ఎవరూ మాట్లాడవద్దన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు మాట్లాడకుండా చూడాలని తెలంగాణ పీసీసీకి సీఎం స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

**లీగల్ టీంతో భేటీ అయిన అల్లు అర్జున్**

అల్లు అర్జున్ తన లీగల్ టీంతో భేటీ అయ్యారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి విచారణ జరిపేందుకు చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులు జారీ చేశారు. నేడు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ నేడు పోలీసుల విచారణకు సంబంధించి లీగల్ ఒపీనియన్స్ తీసుకుంటున్నారు.



## చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదు..

- నగరంలోని పలు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్
- చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదుల రావడంతో తనిఖీలు
- తౌతానికుంట, భగీరథమ్మ చెరువు, నార్సింగ్‌లోని నెక్నాంపూర్ చెరువుల ఆక్రమణలపై కమిషనర్ ఆగ్రహం..



**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని పలు చెరువులను హైడ్రా కమీషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదుల రావడంతో రంగనాథ్ తనిఖీలు చేపట్టారు. నానక్‌రామ్ గూడకు చేరువలో ఉన్న తౌతానికుంట, భగీరథమ్మ చెరువు, నార్సింగ్‌లోని నెక్నాంపూర్ చెరువుల ఆక్రమణలపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలతో పాటు.. ఆయా చెరువల్లోకి వరద నీరు చేరకుండా కాలువలను మల్లించడం.. మూసివేయడంపై రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులతో క్షుణ్నంగా పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని హైడ్రా అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెరువులలో మట్టిపోయడంతో పాటు ఆఖరికి వరద కాలువలను కూడా కనిపించకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఖాళీ స్థలంలో వర్షపు నీరు వెళ్లే రహదారులు మూసుకుపోవడంతో తమ అపార్టుమెంట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోందని స్థానికులు ఆరోపించారు. నానక్ రామ్ గూడ ప్రధాన రహదారికి ఎగువున ఉన్న తౌతాని కుంట చెరువు నీరు..దిగువవైపు ఉన్న భగీరథమ్మ చెరువుకు వెళ్లే కాలువ లింకు తెగిందని స్థానికులు తెలిపారు.వరదనీటి కాలువలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, దుకాణాలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. చెరువులకు ఆనుకుని ఉన్న స్థలాలు తమవంటూ పలువురు కమిషనర్‌ను కలువగా.. పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తే క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హైడ్రా కమిషనర్ చెప్పారు. ఇదిలా ఉంటే.. నార్సింగ్ దగ్గర మూసి నది పరీవాహక ప్రాంతాన్ని రంగనాథ్ పరిశీలించారు. కొన్ని నిర్మాణ సంస్థలు మూసి నదిలోకి పోసిన మట్టిని తొలగించాలని ఆదేశించారు. బఫర్ జోన్‌లో మట్టి పోస్తే ఆయా సంస్థలపై చర్యలుంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.

## రికమెండేషన్లకు తలొగ్గకుండా నియామక పత్రాలు

- రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేత
- రికమెండేషన్లకు తలొగ్గకుండా నియామక పత్రాలు
- రోజ్‌గార్ మేళాలో ప్రతిభ కలిగినవారికే ఉద్యోగాలు
- నా శాఖలో మరికొన్ని ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

రోజ్‌గారి మేళాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయి...ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో (ఈ 11 మేళాలో) కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు కిషన్ రెడ్డి. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది... ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు... ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు కిషన్ రెడ్డి.

కరోనాతో ఎన్నో దేశాల ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు



ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి... చాలా

మిగతా 2లో



## మంచుకుటుంబంలో మళ్లీ రచ్చ

- మంచు విష్ణుపై మరోసారి పహాడీషరీఫ్ పోలీసులకు మనోజ్ ఫిర్యాదు
- తనకు విష్ణు నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదు.

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మంచు కుటుంబంలో మళ్లీ రచ్చ మొదలైంది. పహాడీషరీఫ్ పోలీసులకు మంచు విష్ణుపై మరోసారి మనోజ్ ఫిర్యాదు చేశాడు. వినయ్ అనే వ్యక్తిపై కూడా మనోజ్ ఫిర్యాదు చేశాడు. ఏడు అంశాలపై విష్ణుపై ఏడు పేజీల ఫిర్యాదును మనోజ్ పోలీసులకు పంపించాడు. ప్రధానంగా విష్ణు నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఇదిలా ఉండగా.. తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు మరోసారి చుక్కెదురు అయింది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ని తెలంగాణ హైకోర్టు కొట్టేసింది.. రిపోర్టర్‌పై

మిగతా 2లో

## అందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు


- రేవంత్ రెడ్డి ప్రతికార పాలనకు తెరలేపారంటూ కవిత ఫైర్
- ప్రజల కోసం కాకుండా కొందరి కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శ
- రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలిసే పని చేస్తున్నాయని ఆరోపణ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని ఆరోపించారు. ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆమె పిచ్చాపాటిగా మాట్లాడారు.

ప్రజల కోసం కాకుండా కొందరి కోసమే ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం పేదల కోసం కాకుండా పెద్దల కోసం నడుస్తోందన్నారు. తాము ఊరూరా తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు. గురుకులాల్లో చనిపోయిన విద్యార్థులకు రూ.25 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్షలతో కేసులు సరికాదన్నారు. ఉమ్మడి పాలకుల కంటే ఇప్పుడే ఎక్కువ నిర్బంధం కనిపిస్తోందన్నారు.

రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని... బీజేపీ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పని చేస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్



ప్రభుత్వమే ఉన్నప్పటికీ దానిని బీజేపీ నడిపిస్తోందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయిందన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో



## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ భేటీ కీలక అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. భూమిలేని నిరుపేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట బోర్డు ఏర్పాటుపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు రైతుభరోసా కోసం కూడా రైతులు ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి తర్వా రైతు భరోసా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారనే విధివిధానాలపై కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది.



## అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు

- నేడు ఉదయం 11 గంటలకు రావాలని ఆదేశం
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌కు నోటీసులు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై చిక్కడపల్లి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో విచారణ కోసం A11గా ఉన్న హీరో అల్లు అర్జున్‌కు నోటీసులు పంపారు.మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు తొక్కిసలాట ఘటనపై హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే దర్యాప్తు చేసుకునేందుకు పోలీసులకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. నోటీసులపై అల్లు అర్జున్ తన లాయర్లతో చర్చించినట్లు తెలుస్తోంది.శనివారం అసెంబ్లీలో సంధ్య థియేటర్ ఘటనపై ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. దీనికి కౌంటర్‌గా అదే రోజు తన నివాసంలో అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ నిర్వహించడంతో ఈ అంశం మరోసారి రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన తన వ్యాఖ్యలను అల్లు అర్జున్ తప్పుపట్టారు. తొక్కిసలాట గురించి తనకు మరుసటి రోజు వరకు తెలియదని, తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. అల్లు అర్జున్ చేసిన కామెంట్లకు కౌంటర్‌గా నిన్న సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నిన్న మీడియా సమావేశం నిర్వహించి మరీ ఆ రోజు ఏం జరిగిందో కూలంకుశంగా వివరించారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా విడుదల చేశారు. ఇప్పుడు తాజాగా చిక్కడపల్లి పోలీసులు విచారణకు రావాలని అల్లు అర్జున్‌కు నోటీసులు జారీచేశారు.

మిగతా 2లో

# మహిళలను కోటీశ్వరులుగా తయారు చేస్తాం..



మొదటి పేజీ తరువాయి

ఏర్పాటులో ప్రజా ప్రభుత్వం మహిళలను భాగస్వామ్యం చేసిందన్నారు.
మహిళలు సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తును గ్రిడ్జ్ ద్వారా కొనుగోలు చేసి వారికి ప్రతి నెల బిల్లులను చెల్లిస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు కోటి మందికి పైగా మహిళలు ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో మహిళల ఆలోచనలో మార్పు వచ్చిందని.. ప్రపంచంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలాని ఆలోచిస్తున్నారన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌స్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు. అదే విధంగా బెస్ట్ ఆఫ్ ద బెస్ట్ అవార్డులను మహిళలకు అందజేశారు.

# రికమెండేషన్లకు తలొగ్గకుండా నియామక పత్రాలు

మొదటి పేజీ తరువాయి

దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు.



# మంచుకుటుంబంలో మళ్లీ రచ్చ

మొదటి పేజీ తరువాయి

దాడి కేసులో ఇప్పటికే మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు పహాడీ షరీఫ్ పోలీసులు.. ఇప్పుడు తాజాగా మోహన్‌బాబుపై కేసు రాచకొండ పోలీసులు నమోదు చేశారు. మోహన్‌బాబు హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ముగియగా.. తీర్పును నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈ క్రమంలోనే మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది.



# మున్షీని కలిసిన అల్లు అర్జున్ మామ..

- మధ్యలోనే వెళ్లిపోవడంతో రకరకాల వార్తలు
- మీటింగ్‌పై క్లారిటీ ఇచ్చిన టీపీసీసీ చీఫ్

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

సంధ్య థియేటర్ ఘటన చుట్టూ తెలంగాణ రాజకీయాలు మంట పుట్టిస్తున్నాయి. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని బీఆర్ఎస్ తెగ ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లడం, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలవడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఆయన మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయారని, దీపాదాస్ ఏం మాట్లాడలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. 'స్వేచ్ఛ – బిగ్ టీవీ'తో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి తమ కాంగ్రెస్ కుటుంబ సభ్యుల్లో ఒకరని అన్నారు.
తమను కలవడానికి వచ్చినట్టు ముందుగా సమాచారం లేదని తెలిపారు. అక్కడ ఉన్న మీడియా వాళ్ళని చూసి పబ్లిక్ ఎక్కువగా ఉన్నారు అంటూ ఆయన వెళ్ళిపోయారని చెప్పారు. బయటకు వెళ్లిన వెంటనే తనకు ఫోన్ చేసి మాట్లాడారని తెలిపారు. అల్లు అర్జున్ మీద కక్ష చూపించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు మహేష్ గౌడ్. ఆయన మామ కాంగ్రెస్ సభ్యుడే అని, అప్పుడు అల్లు అర్జున్ కూడా తమ కుటుంబ సభ్యుడే అవుతారని పేర్కొన్నారు.చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం కోరినా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అల్లు అర్జున్ సంఘటనను బీఆర్ఎస్, బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో సీఎం మాట్లాడాక గానీ ప్రతిపక్షాలకు గుర్తు రాలేదని వ్యాఖ్యానించారు. ఇక, చిత్రసీమ ఆంధ్రాకు వెళ్తుందని చాలా సిల్లీగా మాట్లాడుతున్నారని అన్నారు. అసలు చిత్రసీమ ఇక్కడకు వచ్చిందే కాంగ్రెస్ నాయకుల వల్ల అని గుర్తు చేశారు. ఇండస్ట్రీకి ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు టీపీసీసీ చీఫ్.

# అందుకే అల్లు అర్జున్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు



మొదటి పేజీ తరువాయి

బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మొదట సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారని, ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసిందన్నారు. దీనిని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పని చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజల పక్షాన పోరాడుతున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని ఆరోపించారు.మంచి పనులు చేస్తామంటే కేసీఆర్ ఈ ప్రభుత్వానికి ఎన్నో సలహాలు ఇచ్చేవారన్నారు. తెలంగాణలో పది శాతం కమీషన్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డి వంటి సంస్థలకు వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్న ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు మాత్రం నిధులు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. రుణమాఫీ కాకపోవడంతో చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర కారణంగా ఆ బ్యాంకును కేసీఆర్ పదేళ్లు దూరం పెట్టారన్నారు. కాంగ్రెస్ తీసుకొస్తున్న 'భూ భారతి'తో భద్రత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 'భూ భారతి' ఒక తిరోగమన చర్య అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తోందని, తాము దీనిని అడ్డుకుంటామని కవిత అన్నారు. గ్రామగ్రామాన తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, కానీ కేంద్రం నుంచి వచ్చిన నిధులు ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.30 వేలు బాకీ పడిందన్నారు. తాను కేవలం జగిత్యాలకే పరిమితం కాబోనని... రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతానన్నారు. తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ కలిసే పని చేస్తాయన్నారు.

# అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు



మొదటి పేజీ తరువాయి

శ్రీతేజ్‌కు మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థికసాయం : మరోవైపు ఇవాళ పుష్ప2 సినిమాను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్.. తొక్కిసలాటలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి వెళ్లిన నవీన్.. శ్రీతేజ్ కుటుంబానికి 50లక్షల రూపాయల చెక్కును అందించారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు నిన్న అల్లు అర్జున్ ఇంటిపై దాడికి దిగిన ఓయూ జేఏసీకి చెందిన ఆరుగురికి బెయిల్ మంజూరైంది.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై చిక్కడపల్లి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో విచారణ కోసం A11గా ఉన్న హీరో అల్లు అర్జున్‌కు నోటీసులు పంపారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు తొక్కిసలాట ఘటనపై హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే దర్యాప్తు చేసుకునేందుకు పోలీసులకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. నోటీసులపై అల్లు అర్జున్ తన లాయర్లతో చర్చించినట్లు తెలుస్తోంది.శనివారం అసెంబ్లీలో సంధ్య థియేటర్ ఘటనపై ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. దీనికి కౌంటర్‌గా అదే రోజు తన నివాసంలో అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ నిర్వహించడంతో ఈ అంశం మరోసారి రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన తన వ్యాఖ్యలను అల్లు అర్జున్ తప్పుపట్టారు. తొక్కిసలాట గురించి తనకు మరుసటి రోజు వరకు తెలియదని, తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. అల్లు అర్జున్ చేసిన కామెంట్లకు కౌంటర్‌గా నిన్న సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నిన్న మీడియా సమావేశం నిర్వహించి మరీ ఆ రోజు ఏం జరిగిందో కూలంకుశంగా వివరించారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా విడుదల చేశారు. ఇప్పుడు తాజాగా చిక్కడపల్లి పోలీసులు విచారణకు రావాలని అల్లు అర్జున్‌కు నోటీసులు జారీచేశారు.



# హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావు క్వాష్ పిటిషన్స్!

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

మేడిగడ్డ బ్యారేజీ ఇష్యూపై బీఆర్ఎస్ నేత కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే అంశంపై భూపాలపల్లిలో కేసు నమోదైన విషయం తెలిసిందే. కాగా దీనిపై విచారణ జరపాలని భూపాలపల్లి కోర్టులో ఓ ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది. దీంతో విచారణ జరిపిన న్యాయస్థానం కేసీఆర్, హరీష్ రావుకు జూలైలో నోటీసులు పంపింది. అయితే తాజాగా ఆ నోటీసులు కొట్టివేయాలని వారిద్దరూ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు వేశారు.
ప్రజా ధనం వృథా అయిందంటూ..ఇక మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో సరైనా రూల్స్ పాటించకుండా నిర్మాణాలు చేపట్టారని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా దీనివల్ల ప్రజాధనం భారీగా వృథా అయిందంటూ పిటిషనర్ పేర్కొన్నాడు. అయితే దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా మరో ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు సోమవారం పిటిషన్లు దాఖలు చేశారు. అయితే వీరి పిటిషన్లపై మంగళవారం విచారణ చేపట్టనుంది న్యాయస్థాం.

# సీవీ ఆనంద్ క్షమాపణలు.. సహనాన్ని కోల్పోయానంటూ పోస్ట్



హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. నేషనల్ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ''ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా'' అని తెలిపారు.
మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

గత పాలకులు కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయకనే పనులు అసంపూర్తిగా ఉన్నాయని, త్వరలో అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి పట్టణంలో మండల నాయకులు, అధికారులతో కలిసి సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మొదట దర్మపురి లక్ష్మీనరసింహ స్వామి, రామ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అయోధ్య నుంచి పాదయాత్రగా తీసుకు వచ్చిన శ్రీరామ చంద్రుడి పాదుకలను ఆయన దర్శించు కున్నారు. అనంతరం గోదావరి పరివాహక ప్రాంతాన్ని, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయాన్ని పరిశీ లించారు. పారిశుధ్య పనులపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లా డుతూ గోదావరి నదిలో డ్రైనేజీ నీరు కలవ కుండా ఎస్టీపి నిర్మాణం గురించి పరిపాలన అనుమతుల కో సం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అదే విధంగా కూరగాయలు అమ్మేవారికి ఇబ్బందులు కలగకుండ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌లో ఉన్న గద్దెలను కూడ కూల్చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ అధికా రులను ఆదేశించారు. ధర్మపురి పుణ్యక్షేత్రానికి చేరుకున్న శ్రీరామ చంద్రుడి పాదుకలను దర్శించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ రామ చంద్రుడి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కృప కటాఓఆలు నియోజక వర్గ ప్రజానికం పైన ఎల్ల వేళల ఉండాలని మనస్ఫూర్తి కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారికి అండగా ఉంటానని అన్నారు. ఒతక ముందు ఆయనకు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం కప్పి ప్రసాదాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషన్ కందుకూరి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు మండల అద్యక్షులు సంగనబట్ల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెలకట్టలేని శ్రమకు విద్యార్థినుల సలాం



సుల్తానాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సమీప పొలాల్లో సోమవారం ఉదయం పలువురు మహిళా రైతులు నాట్లు వేస్తున్నారు.. ఇంతలో కేకులు, మిఠాయిలు పట్టుకొని అక్కడికి ఓ పాఠశాల విద్యార్థినులు చేరుకున్నారు. ఈరోజు జాతీయ రైతు దినోత్సవమని తెలియజేయడంతోపాటు శుభాకాంక్షలు చెప్పడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అనంతరం వారితో కేకు కోయించి మిఠాయిలు పంచారు. కాసేపు విద్యార్థినులు కూడా నాట్లు వేసి అన్నదాతల అవతారమెత్తారు. రైతు దినోత్సవం రోజు స్వయంగా మడిలోకి దిగి అన్నదాతల వ్యయప్రయాసల గురించి తెలుసుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని విద్యార్థినులు పేర్కొన్నారు.



**మాజీ ప్రధాని పీవీకి సీఎం రేవంత్ నివాళులు**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి పీవీ చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం కొనియాడారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి తదితరులు పీవీకి నివాళులర్పించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# కళాత్మక చిత్రాల దర్శకుడు శ్యామ్ బెనెగల్ ఇక లేరు


- హైదరాబాద్‌లో పుట్టిపెరిగిన దిగ్దర్శకుడు
- ముంబయిలో కన్నుమూత
- చివరి శ్వాస వరకూ సినిమాతోనే ప్రయాణం..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

భారతీయ సినిమాను అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టి సత్తా చాటిన హైదరాబాదీ... సమాంతర చిత్రాలతో ఎన్నో కథలు, పాత్రలకు సజీవ రూపాన్నిచ్చిన సినీ మాంత్రికుడు... శ్యామ్ బెనెగల్(90) కన్నుమూశారు. ప్రకటనలు, డాక్యుమెంటరీలతో ప్రయాణం మొదలుపెట్టిన ఆయన.. క్లాసిక్ చిత్రాల దర్శకుడిగా గుర్తింపు పొందారు. ధారావాహికలపైనా తనదైన ముద్ర వేశారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం 6.38 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. శ్యామ్ బెనెగల్ 1934 డిసెంబరు 14న హైదరాబాద్‌లో జన్మించారు. సికింద్రాబాద్ మహబూబ్ కళాశాల, నిజాం కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆయన విద్యాభ్యాసం సాగింది. ఆయనకు భార్య నీరా బెనెగల్, కుమార్తె పియా బెనెగల్ ఉన్నారు.

**వాస్తవిక చిత్రాలతో ప్రత్యేకత చాటి..**

1959లో ముంబయిలోని ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా చేరారు. తొలి సినిమా ‘అంకుర్’తోనే విశేష గుర్తింపు సాధించారు. జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలెన్నో సొంతం చేసుకున్నారు. వాస్తవిక చిత్రాల దర్శకుడిగా తనదైన ప్రత్యేకత ప్రదర్శిస్తూ ‘చరణ్‌దాస్ చోర్’, ‘మంథన్’, ‘భూమిక’, ‘అనుగ్రహం’, ‘జునూన్’, ‘మండి’, ‘త్రికాల్’, ‘సుహాస్’, ‘సూరజ్ కా సాత్వా ఘోడా’, ‘సర్దారీ బేగమ్’, ‘హరీ భరీ’, ‘జుబేదా’ తదితర చిత్రాల్ని తెరకెక్కించారు. ఆయన చివరిగా చేసిన ‘ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్’ గతేడాది విడుదలైంది. చివరి వరకూ సినిమాతోనే తన ప్రయాణం కొనసాగించిన ఆయన పలు లఘు చిత్రాలు, ధారావాహికలకూ దర్శకత్వం వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన ‘డిస్కవరీ ఆఫ్ ఇండియా’ని ధారావాహికగా తెరపైకి తీసుకొచ్చారు. సత్యజిత్ రే, సుభాష్ చంద్రబోస్ జీవిత కథలతో డాక్యుమెంటరీలు తీశారు. తెలుగు ధారావాహికగా ‘అమరావతి కథలు’ తెరపైకి తీసుకొచ్చారు.






# రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

విస్తృతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూడబోతోందని, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని, స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను, ఫార్మా విలేజ్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. సోమవారం ప్రజాభవన్‌లో జరిగిన ‘రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి’(ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయనతోపాటు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అన్ని బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ‘‘ ‘తెలంగాణ రైజింగ్’ అనే కోణంలో బ్యాంకర్లు దూరదృష్టితో ఆలోచించి రుణాల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయి.. త్వరలో టెండర్లు పిలవబోతున్నాం. 2024 ఖరీఫ్ (వానాకాలం) సీజన్లో రూ.54,480 కోట్ల పంటరుణాల లక్ష్యం కాగా రూ.44,438 కోట్లు(81.57 శాతం) బ్యాంకులు ఇచ్చాయి.ప్రస్తుత రబీ (యాసంగి) సీజన్ పంటరుణాల పంపిణీకి మరో నెలరోజుల సమయం ఉన్నందున వేగం పెంచాలి. బ్యాంకర్లకు వసూళ్లు పెరిగినా రుణాల పంపిణీ తగ్గింది.. ఇది సహజ సూత్రాలకు విరుద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద బ్యాంకులకు జమ చేసింది. వ్యవసాయ యాంత్రీకరణ ఎగ్జిబిషన్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలి. ఈ యంత్రాలకు, ఆయిల్‌పామ్ పంట సాగుకు రుణాలిచ్చే విషయంలో బ్యాంకర్లు ఉదారంగా వ్యవహరించాలి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇవ్వడంపై బ్యాంకర్లు శ్రద్ధ చూపితే ఎక్కువ మందికి ఉపాధి, పెద్ద మొత్తంలో వస్తు ఉత్పత్తి జరిగి జీఎస్‌డీపీ పెరుగుతుంది. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా 1000 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు వారితో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో హరిత ఇంధన ఉత్పత్తికి బ్యాంకర్లు పెట్టుబడులు సమకూర్చాలి’’ అని భట్టి కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన అప్పులు వసూలు కాకపోతే బ్యాంకింగ్ వ్యవస్థకు, సమాజానికి నష్టమని చెప్పారు. రుణాలను నిర్దేశిత లక్ష్యం మేరకు ఇవ్వకపోతే బ్యాంకర్లపై ప్రజలకు విశ్వాసం పోతుందని పేర్కొన్నారు.




# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీ అగ్ని ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌పోర్టుకి సమీపంలో నిర్మాణంలో ఉన్న అమర్‌రాజా బ్యాటరీ కంపెనీ మూడో అంతస్తులో మంటలు ఎగసిపడ్డాయి. సుమారుగా రెండు గంటల పాటు మంటలు చెలరేగడంతో 5 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినా మంటలు అదుపులోకి రాలేదు. అయితే ఈ ప్రమాద ఘటనలో ఎవరికి ఎలాంటి

**మరో చోట అగ్ని ప్రమాదం..**

ఇదిలా ఉండగా.. ఏపీలో మరో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పరవాడ ఫార్మా సిటీలో విష వాయువులు లీక్ అయ్యాయి. రక్షిత డ్రగ్స్ నుంచి ఒక్కసారిగా వాయువులు విడుదల కావడంతో నలుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషయంగా ఉంది. ఘటపై అప్రమత్తమైన కంపెనీ యాజమాన్యం కార్మికులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ కంపెనీలో సోమవారం ఉదయం తెల్లవారుజామున రక్షిత డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో విష వాయువులు లీకు అయ్యాయి. దీంతో ఫార్మా కంపెనీలో పని చేస్తున్న నలుగురు కార్మికులు విష వాయువు వల్ల అస్వస్థతకు గురైయ్యారు. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదంపై వెంటనే స్పందిచిన కార్మికులు ఫైర్ సిబ్బందికి, యాజమాన్యంకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే రంగలోకి దిగిన ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపు చేశారు. ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రూ.8,440 కోట్లతో జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వార్షిక బడ్జెట్‌కు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.8,440 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. మేయర్ అధ్యక్షతన కమిషనర్ ఇలంబర్తి సమక్షంలో సమావేశమైన స్టాండింగ్ కమిటీ.. బడ్జెట్ అంచనాలపై విస్తృతంగా చర్చించింది. పలు విభాగాలకు సంబంధించి సభ్యులు అడిగిన సందేహాలను ఆయా విభాగాల అధికారులు నివృత్తి చేశారు. దీంతో స్టాండింగ్ కమిటీ....రూ.8,440 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది.రెవెన్యూ రాబడులు రూ.4,445 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.4 వేల కోట్లుగా అంచనా వేశారు. రూ.445 కోట్ల రెవెన్యూ మిగులు చూపారు. హెచ్‌సీటీ కింద రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీకి రూ.2,654 కోట్లు గ్రాంట్ రూపంలో కేటాయించినట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. 202425లో రెవెన్యూ రాబడులను రూ.5,938 కోట్ల నుంచి రూ. 4,052 కోట్లకు సవరించినట్లు తెలిపారు. ఆమోదిత బడ్జెట్ నుంచి ఘన వ్యర్థాల నిర్వహణకు రూ.687 కోట్లు, వీధి దీపాల కోసం రూ.186 కోట్లు, భూసేకరణ కోసం రూ.283 కోట్లు, ఎస్ఎన్‌డీపీ కింద రూ.408 కోట్లు, హెచ్‌సీటీ కోసం రూ.1,690 కోట్లు, గ్రీన్ బడ్జెట్‌కు రూ.344 కోట్లు కేటాయించబోతున్నట్లు మేయర్ తెలిపారు



# స్మగ్లర్ హీరోకు అవార్డులా.. బన్నీపై మరోసారి సీతక్క ఫైర్!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

అల్లు అర్జున్ 'పుష్ప' సినిమాపై మంత్రి సీతక్క మరోసారి ఫైర్ అయ్యారు. ఈ స్మగ్లర్ స్టోరీ చూసి ఇద్దరు నేరస్థులుగా తయారయ్యారని, సమాజాన్ని, యువతను తప్పుదారి పట్టించే సినిమాకు ఎలా అవార్డ్స్ ఇచ్చారని మండిపడ్డారు. జైబీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సోమవారం వరంగల్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క.. పోలీస్‌లను బట్టలిప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డులు ఎలా ఇచ్చారో సమాజం ఆలోచించాలని, సందేశాత్మక సినిమాలనే ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

**పోలీస్ విలన్ ఎలా అవుతారు?**

ఈ మేరకు ఒక స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతారు? ఇవేం సినిమాలు. ఇలాంటి సినిమాలు నేరప్రవృత్తిని పెంచేలా ఉన్నాయి. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాలి. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సినిమాలకు ప్రోత్సాహం అందిస్తుందో అలోచించాలి. మంచి సినిమాలనే గౌరవిద్దాం. హక్కులు కాపాడే లాయర్ జీరో.. స్మగ్లింగ్ చేసే సినిమాలు హీరో ఎలా అవుతాడు? అంటూ ఘాటు విమర్శలు చేశారు.

**బన్నీకి డీకే అరుణ మద్ధతు..**

ఇదిలా ఉంటే.. అల్లు అర్జున్ కు బీజేపీ మహబూబ్ నగర్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మద్దతు పలికారు. అల్లు అర్జున్ పై ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ కుట్ర చేస్తున్నట్టు కనిపిస్తోందన్నారు. ఇందులో రాజకీయ కుట్ర కోణం కనిపిస్తుందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ఎపిసోడ్ ను రాజకీయంగా ఎందుకు పొలిటికల్ టర్న్ చేశారో అర్థం అవ్వడం లేదన్నారు. ఈ విషయాన్ని ఇంత పెద్ద రచ్చ చేయడం సరికాదన్నారు. నిన్న అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసింది కాంగ్రెస్ నేతలేనని ఆరోపించారు. కాంగ్రెస్ సపోర్ట్ తోనే దాడి జరిగిందని ధ్వజమెత్తారు. రేవంత్ కుటుంబ సభ్యుల వేధింపులతోనే కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు డీకే అరుణ.

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో ఆరుగురికి రిమాండ్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

అల్లు అర్జున్ ఇంటిపై దాడితో వివాదం మరింత ముదిరింది. దాడి చేసిన వారిపై అల్లు అరవింద్ ఫిర్యాదు చేశారు. దీంతో దాడి చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన వారిని రెడ్డి శ్రీనివాస్, మోహన్, నాగరాజు, నరేష్, ప్రేమ్ కుమార్, ప్రకాష్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఆరుగురుని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి నిందితులపై BNS 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. దీంతో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో ఈ ఆరుగురికి రిమాండ్ విధించింది.సినిమా వాళ్లను టార్గెట్ చేసి ఎటాక్ చేశారు

మరోవైపు అల్లు అర్జున్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అల్లు అర్జున్ తీరును తప్పుబడుతూ కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. అదే సమయంలో అల్లు అర్జున్‌కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సపోర్ట్‌గా నిలిచాయి. బన్నీ ఇంటిపై కుట్రతోనే దాడి చేశారంటూ ఈ రెండు పార్టీలు కౌంటర్లు వేశాయి. సినిమా వాళ్లను టార్గెట్ చేసి ఎటాక్ చేశారంటూ ఆరోపించాయి.దాడి చేసిన వారు అధికార పార్టీకి చెందిన వారంటూ విమర్శలు గుప్పించాయి.



# మూసీ.. ముందడుగు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంకు నుంచి రుణం తీసుకోవడానికి తెలంగాణకు కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ప్రపంచ బ్యాంకుకు సిఫార్సు చేయడానికి అంగీకరిస్తూనే సమగ్ర ప్రాజెక్టు నివేదికలు(డీపీఆర్) అందజేయాలని, రుణ ఒప్పందం జరగడానికి ముందే డీపీఆర్‌లు సాంకేతికంగా అనుమతి పొందాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. ఈ మేరకు విదేశీ సాయానికి సంబంధించి సిఫార్సులు చేసే కమిటీ తీసుకొన్న నిర్ణయాన్ని వెల్లడిస్తూ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ రజని తనేజా తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రపంచబ్యాంకు నుంచి రూ.4,100 కోట్ల రుణం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సంబంధిత ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను ఆగస్టులో కేంద్రానికి అందజేసింది. ప్రపంచబ్యాంకు నుంచి రాష్ట్రం అప్పు తీసుకోవాలంటే కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కమిటీ సిఫార్సు చేయాల్సి ఉంటుంది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరిట... పంపిన ప్రాథమిక నివేదికలో నదిని పునరుజ్జీవం చేసి ఆర్థిక, పర్యాటక వృద్ధికి తోడ్పడేలా చేయడం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. హైదరాబాద్ మధ్యలో నుంచి మూసీ ప్రవహిస్తోందని, దీన్ని పునరుజ్జీవం చేస్తే జీవ వైవిధ్యం పెరగడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పడానికి తోడ్పడుతుందని వెల్లడించింది. నదిలో పరిశుభ్రమైన నీరు ప్రవహించేలా చేస్తామని, భారీ వర్షాలు, వరదల నుంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, పనులు పూర్తయ్యాక మూసీకి ఇరువైపులా నగర స్వరూపమే మారిపోతుందని, ప్రగతికి కొత్త కేంద్రాలు ఏర్పడతాయని వెల్లడించింది. నీటి యాజమాన్యంలో నాలుగు ప్రధానాంశాలు ఈ ప్రాజెక్టు కింద నీటి యాజమాన్యానికి సంబంధించి నాలుగు ప్రధానాంశాలు చేపట్టాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. అందులో... మురుగునీటి శుద్ధీకరణ, వరదనీరు సవ్యంగా వెళ్లేలా చూడటం, వర్షపునీరుమురుగు నీరు కలవకుండా చర్యలు, లాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్ ఉన్నాయని వివరించింది. లాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్‌లో భాగంగా నదిని యథాస్థితికి తేవడం, రివర్ ఫ్రంట్ పొడవునా ప్రజలకు సదుపాయాలు, రోడ్లు, ట్రాన్స్‌పోర్టును మెరుగుపరచడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్)ను సాధించడంలోనూ దోహదపడుతుందని, ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతో ఇందులో వివిధ కార్యక్రమాలను చేపడతామని, 2030 డిసెంబరులోగా దీన్ని పూర్తి చేయడం లక్ష్యమని తెలిపింది. ప్రపంచబ్యాంకు రుణం కోసం ప్రతిపాదించిన పనులకు రూ.5,863 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ.4,100 కోట్లు ప్రపంచ బ్యాంకు అప్పుగా ఇస్తే, మిగిలిన రూ.1,763 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని, సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరిగిందని వివరించింది. అనుమతులు, పునరావాసం ఇలా అన్ని అంశాలతో ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలించిన కేంద్ర గృహపట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని కమిటీ ప్రపంచబ్యాంకు నుంచి రుణం తీసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించడంతో ముందడుగు పడినట్లు అయింది. డీపీఆర్‌ల తయారీ బాధ్యతను కన్సల్టెన్సీ సంస్థలకు అప్పగించిన మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్... త్వరలోనే వాటిని పూర్తి చేయించి కేంద్రానికి, ప్రపంచబ్యాంకుకు అందజేయనున్నట్లు తెలిసింది.

# సీఎంను కలవనున్న తెలుగు సినీ ప్రముఖులు!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో తెలుగు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే యోచనలో ఉన్నారు. ఈ మేరకు నిర్మాణ నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలపై చర్చిస్తామని నాగవంశీ అన్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘డాకూ మహారాజ్’. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ సినిమా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ మీడియా సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ సినిమా విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా అని అడగ్గా ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ అపలేరని ఈసారి నుంచి కస్త జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుందని, ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలం అన్నవారు ఒకవేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా అని తెలిపారు. వారి పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటామని, ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు.అలాగే సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా అని ప్రశ్నించగా తాను డబ్బు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తానన్నారు. ఇండస్ట్రీకి ఏపీ గవర్నమెంట్ నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి: మంత్రి ఉత్తమ్

**సూర్యాపేట ,తెలంగాణ ముచ్చట్లు:**

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముక్త్యాల్ బ్రాంచ్ కెనాల్ జాన్‌పహాడ్ ఎత్తి పోతల పథకానికిఇ కొత్త పైపులైను, పంప్ హౌస్ పనులు జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి పనులపై సోమవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులతో నిర్వహించిన వెబెక్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి నెలలో జరిగే పెద్దగట్టు జాతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. జాతరకు సంబంధించి అన్ని శాఖలు ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. నవోదయ ఉద్యానం కోసం గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో స్థలసేకరణకు పరిశీలిస్తున్నట్లు, అగ్రికల్చరల్ యూనివర్సిటీకి మఠంపల్లి మండలంలో వంద ఎకరాలను గుర్తించినట్లు, స్థల పరిశీలనకు మంగళవారం బృందాన్ని పంపుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మ్యాపింగ్, ఆర్కిటెక్ వంటి పనులు ఏడబ్ల్యూఐడీసీ వారి ద్వారా జరుగుతున్నాయన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ ఈఈ సీతారామయ్య మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పది, కోదాడలో ఆరు అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. హుజూర్‌నగర్ మండలంలో క్రిస్టియన్ గ్రౌండ్ అప్లికేషన్ ఆఫ్ టౌన్ హాల్, మేళ్లచెరువు, రామాపురంలో కమ్యూనిటీ హాల్, చింతలపాలెం, పాలకవీడులో ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ల నిర్మాణపనులు, మినీ స్పోర్ట్స్ స్టేడియం కోసం టెండర్లు పిలిచినట్లు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో సూర్యనారాయణ, ఇరిగేషన్ ఈఈ రామ్ కిషన్, సీపీవో ఎల్.కిషన్, డీఆర్డీవో అప్పారావు, డీటీడీవో శంకర్, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకోవాలి

- కిల గణపురం బిఆర్ఎస్ యువ నాయకుడు పోలిశెట్టి ప్రతాప్



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం ఇచ్చిన హామీ ని అమలు చేయాలని గణపురం మండలం బీఆర్ఎస్ యువ నాయకులు పోలిశెట్టి ప్రతాప్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని,ఈ డబ్ల్యూ ఎస్ జి ఓ 29 ను తక్షణమే రద్దు చేయాలని అన్నారు.బీసీలకు ప్రత్యేక శాఖ కేటాయించాలని ఆయన కోరారు.బడ్జెట్లో లక్ష కోట్ల బడ్జెట్ ను బీసీల అభివృద్ధికి కేటాయించాలి ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ రిజర్వేషన్లు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం 60 శాతం బీసీలకు కేటాయించాలి .ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో బీసీలకు 60 శాతం రిజర్వేషన్ ఆములయ్యే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు అర్జీలను వేగంగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం
వనపర్తి జిల్లా సమీకృత వనపర్తి జిల్లా సమీకృత భవన కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రధావాణి కార్యక్రమానికి అర్జీలు తీసుకున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజా సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.40 అర్జీలు వచ్చాయి అని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖ జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేయబెట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించెలా నాకు చర్యలు చేపట్టాలని పేరుకున్నరు. హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి వచ్చిన ఫిర్యాదులను. జిల్లా నుంచి వచ్చిన జిల్లా నుంచి వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉన్న అర్జీలను వారం లోపు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లా అదుపు స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగవార్. వనపర్తి జిల్లా అదునపు రెవెన్యూ కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి రెవిన్యూ డివిజన్ అధికారి సుబ్రహ్మణ్యం. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టర్ సీసీ కుమార్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో లీడర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేళ నిర్వహించారు అదేవిధంగా విద్యార్థులు గణితంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశానికి గణితంలో సుదీర్ఘమైన ప్రస్థానం ఉందని దీన్ని మనం ప్రోత్సహించాలని అన్నారు రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మనదేశంలో గణిత శాస్త్ర అధ్యాయానికి అదనపు ప్రోత్సహం అందించాలని సూచించారు 12 సంవత్సరాల వయసు లోనే గణితంలో రామానుజన్ మంచి గుర్తింపు పొందారని అన్నారు, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ , డి విష్ణువర్ధన్ సాగర్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస్ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్స్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లాలో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మాగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వీ, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చెల్లని చెక్కు కేసులో 6 నెల్లలు జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి శివ నాయక్ సోమవారం చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5,00,000/ జరిమానా విధించారు. కల్లెం వీరాంజనేయులు వద్ద రాంశెట్టి శ్రీను(ఐటీసీ ఎంప్లాయ్ సారపాక) 5 లక్షల రూపాయలు చెక్ హామీగా పెట్టి రూ. 5,00,000/ తీసుకున్నాడు.. ఆ చెక్ బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయింది. సదరు కల్లెం వీరాంజనేయులు కోర్టులో కేసు వేయడం జరిగింది. సదరుకోర్టులో వాదపవాదములు అనంతరం ముద్దాయి రామ్ శెట్టి శ్రీనుకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 5,00,000/ నష్టపరిహారం విధించారు. పిర్యాదు తరుపున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించినారు



# సింగరేణి సేవా సభ్యుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

- ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి దుర్గం సుమతి రాం చందర్ ప్రశంస

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
సింగరేణి సేవా సభ్యుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రాంచందర్ ప్రశంసించారు.సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి ఎంప్లాయిస్ వైవ్స్ అసోసియేషన్ (సేవా) సభ్యుల భాగస్వామ్యంలో సోమవారం ఉదయం పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం సేవా సమితి స్టాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి దుర్గం సుమతి రామచందర్ గారి చేతుల మీదుగా అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి నూట పాతిక కిలోల బియ్యం నిర్వాహకులు షహనాజ్ కి మరియు సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాల వెలుగు) పాఠశాల ఉపాధ్యాయిని చంద్రకళకు ఐదు వేల రూపాయల వేతన రూపంలో చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సేవ సభ్యుల సామాజిక సేవలను అభినందించారు. అలాగే సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అనేకమంది యువతులకు మహిళలకు చేతివృత్తులలో శిక్షణ ఇప్పిస్తూ మహిళలను ఆర్థిక స్వావంబన దిశగా సంస్థ ప్రోత్సహిస్తుందని ఆమె అన్నారు. శిక్షణ కేంద్రాలను మణుగూరు చుట్టుపక్కల యువతులు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న పలువురు యువతులు మహిళలు తయారుచేసిన డ్రస్సులను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టారు. ఈ సందర్భంగా వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్న యువతులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సేవా సభ్యులు యువతులు సేవా స్టాల్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సందర్శకుల రాకతో స్టాల్ వద్ద ఎంతో సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్ చార్జ్ జీఎం వెంకట రామారావు, ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్, శారద రామారావు, సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, రామేశ్వర్, సేవా కార్యదర్శి షాకీరా రవూఫ్, అవినాష్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్,గుర్తింపు సంఘం నాయకులు వై రామ్ గోపాల్, రామ నరసయ్య,ప్రాతినిధ్య సంఘ నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, గట్టయ్య,సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, నాయకులు టీ వీ వి ప్రసాద్, సేవా సభ్యులు జమీలా బేగం, సంధ్య,మాధవి, శోభా, విజయ, రేణుక, ఖత్తార్, రాయుడు సత్యవతి,రమ, ఉమా, కనకలక్ష్మి, కళ్యాణి, బి సత్యవతి, మాధురి, నాగలక్ష్మి, కౌసల్య, ఎం.లక్ష్మి ,ఎం సత్యవతి ,విశాల, కుమారి, ఎం మాధురి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




# యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం సమాజానికి ఆదర్శం

- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి
- ఖమ్మం టి ఎన్ జి ఓ ఎస్' ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
యేసుక్రీస్తు చూపిన ప్రేమ, ఆయన త్యాగం ఈ సమాజానికి ఎంతో ఆదర్శమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి లు అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి శ్రీనివాసరెడ్డి లు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యేసు క్రీస్తు పుట్టినరోజు డిసెంబర్ 25 ను క్రిస్మస్ పర్వదినంగా క్రైస్తవ సోదరులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్పగా జరుపుకుంటారని అన్నారు. యేసుక్రీస్తు చూపిన మార్గం శాంతి మార్గమని, అందుకే ఆయనను కరుణామయుడు అంటారని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు అందరూ క్రిస్మస్ కేకును ఒకరి కొకరు తినిపించి ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అరుణ, జిల్లా డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మైనింగ్ ఏడి రావూరి సాయినాథ్, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి, ల్యాండ్ సర్వే ఎడి శ్రీనివాసరావు, డిపిఓ శ్రీనివాస్, డీఈవో సోమశేఖర్ శర్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, మిషన్ భగీరథ జిల్లా అధికారిని పుష్పలత, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీలత, జిల్లా హౌసింగ్ ఈఈ శ్రీనివాస్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు కొణిదేన శ్రీనివాసరావు (బుల్లెట్), గుంటపల్లి శ్రీనివాసరావు, జెడ్ఎస్ జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కోణార్, ఆయుష్ సగ్గుర్తి ప్రకాష్, వెంకన్న, ఎర్ర రమేష్, శంకర్, శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు, ప్రభుత్వ డ్రైవర్ల సంగం ఖమ్మం జిల్లా బాధ్యులు, జిల్లా గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దరిపల్లి(డేర్) కళాశాలలో ఘనంగా నిర్వహించిన నేషనల్ మ్యాథమెటిక్స్ డే

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
డిసెంబర్ 22 2024 శ్రీనివాస రామానుజన్ జన్మదినం మరియు నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా సోమవారం దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల నందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్ తీటా, కాస్ తీటా, టాన్ తీటా, కాట్ తీటా, సెక్ తీటా మరియు కోసెక్ తీటా బృందాలుగా ఏర్పడి క్విజ్ లో పాల్గొన్నారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి శ్రీనివాస రామానుజన్ అంతటి వారు కావాలని ఆకాంక్షించారు. ఈ క్విజ్ పోటీలో విన్నర్ గా ఎంపికైన కోసెక్ తీటా టీం జోష్ణ, ప్రదీప్, నవదీప్ సభ్యులను మరియు రన్నర్ గా ఎంపికైన కాస్ తీటా టీం సౌమ్య, కిషోర్, సుమంత్ సభ్యులను దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, మ్యాథమెటిక్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, బీటెక్ అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి, లక్ష్మీ ప్రసన్న మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# నేడు ఖమ్మంలో నిర్వహించే కాంగ్రెస్ ర్యాలీకి పార్టీ నాయకులకు, శ్రేణులకు ఆహ్వానం

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపు

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా.. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) నుంచి జెడ్పీ సెంటర్ వరకు జరిగే నిరసన ర్యాలీకి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరారు. అనంతరం నూతన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించే.. కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిదిగా కోరారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

# మాజీ సర్పంచ్ జోడుమంతల రమేష్ పై కేసు నమోదు

- వివాహేతర సంబంధమే కారణం: ఎస్ఐ ఎ. సురేష్

వేలేర కమ్మరిపేట మాజీ సర్పంచ్ జోడుముందల రమేష్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్సై ఏ సురేష్ తెలిపారు. ఎస్ఐ వివరాలు వెల్లడిస్తూ వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన ఓ వివాహితతో అక్రమ సంబంధం కలిగి ఉన్నారని తెలిపారు.నా కోడలితో అక్రమ సంబంధం పెట్టుకోవడమే కాక, అసభ్య పదజాలంతో తన పైకి ఘర్షణకు దిగి దాడికి యత్నించిన జోడుముంతల రమేష్ తో తనకు ప్రాణహాని ఉందని అదే గ్రామానికి చెందిన లావుడియా రాజ్య నాయక్ తండ్రి రూప్ల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి

# కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మీయ సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
సింగరేణి వ్యాప్తంగా వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న ముప్పయి వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, ఓబి వర్కర్లకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీ శీతాకాలపు సమావేశాలలో గత మంగళవారం నాడు సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకురావడంతో పాటు తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా ప్రత్యేకించి కలిసి వినతి పత్రం అందజేయడం పట్ల మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల తరపున ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కాంట్రాక్ట్ కార్మికులు శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. బుద్దిస్ట్ సంఘం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ వీలైనంత త్వరగా రాష్ట్ర ప్రభుత్వ జీవో ద్వారా వేతనాలు పెంచడం లేదా హై పవర్ కమిటీ వేతనాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసేంతవరకు మీరు మరింత స్ఫూర్తి దాయకంగా ఈ సమస్య పరిష్కారానికి మరింతగా కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పలు సమస్యలపై పాయం వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ వర్కర్ల, ఓబి వర్కర్ల, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల, ప్రైవేటు వాహన డ్రైవర్ల మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి కూడా ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యే ని కోరారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు లేదా రాష్ట్ర ప్రభుత్వ జీవో అమలు చేసి వేతనాలు పెంచాలి,సింగరేణిలో అమలవుతున్న అమానవీయ పెనాల్టీ రద్దుకు తగు చర్యలు చేపట్టాలి,సింగరేణి సివిల్ సెక్యూరిటీ మరియు పర్చేజ్ ఓబి విభాగాలలో నిర్వాసితులకు, ప్రభావిత గ్రామాల నిరుద్యోగులకు డిపెండెంట్ లకు మరియు స్థానికులకు ఎనభై శాతం ఉపాధి కల్పించాలి, ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ప్రైవేటు వాహన డ్రైవర్లకు ఓబి వర్కర్లకు కేటాయించాలి.అన్ని విభాగల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేటు సెక్యూరిటీ కార్డులకు వాహన డ్రైవర్లకు ఓబి వర్కర్లకు వారి కుటుంబ సభ్యులకు ఐఎస్ఐ వైద్య సేవలు వర్తింప చేయాలి ప్రమాద బీమా మరియు బయట ప్రమాదాలకు భీమా పథకాలు అమలు చేయాలి.సింగరేణిలో కూడా ఉచిత వైద్యం మరియు వారి పిల్లలకు ఉచిత విద్య అందజేయాలి ,అన్ని విభాగాల కాంట్రాక్ట్ వర్కర్లకు ప్రతినెల ఏడవ తేదీలోగా వేతనాల చెల్లింపుకు చర్యలు చేపట్టాలి, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి,సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులను సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్లుగా గుర్తించాలి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి ఐదు వేల రూపాయలు చెల్లించాలి, సెంట్రల్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి ,సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి ఎమ్మెల్యే గారు తమ అనుభూతిని వ్యక్తం చేస్తూ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే వరకు శక్తివంతం లేకుండా కృషి చేస్తారని ఆయన కాంటాక్ట్ కార్మికుల హర్షద్వారాల మధ్య ప్రకటించారు. ఇతర సంక్షేమ పథకాలు కూడా వర్తించే విధంగా చూస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఆంగోత్ మంగీలాల్, నల్లా రమేష్, సాధన పల్లి రవి, వై సంజీవరావు, పి వెంకటేశ్వర్లు, టి రాములు, కృష్ణ, జి శ్రీనివాస్, జె నాగయ్య, యు శివరామకృష్ణ, కే నాగేశ్వరరావు, కే గురుమూర్తి, జీ తులసి, కే రమణ ఎస్ లక్ష్మి, ఎస్ నళిని, టి మౌనిక, వి లక్ష్మి, ఎం సమ్మక్క, బి విజయ కుమారి, రాజేశ్వరి, కౌసల్య, జయకుమారి, ఎస్ వసంత, కె సడాలు ,జిమోహన్,నాగమణి,పి రేణుక, చంటి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




## అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి ఈ దేశ ప్రజలకి క్షమాపణ చెప్పాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వర్గ సంఘం భవనంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ దేశంలో లౌకికత్వాన్ని రక్షించాలని అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కి సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చేముందు ఈసారి బిజెపి ప్రభుత్వానికి 400 పార్లమెంట్ సీట్లు వస్తాయని 400 సీట్లు రాగానే రాజ్యాంగాన్ని మారుస్తామని ఎన్నికల ప్రచారంలో మోడీ ప్రభుత్వం చెప్పుకుంది. అంతేకాకుండా ఈ దేశంలో ఉన్న ముస్లింలపై క్రిస్టియన్లపై అక్క సును వెళ్ళ కక్కింది. ముస్లింలు క్రిస్టియన్లు ఈ భారతదేశం లో వాళ్లు కాదు వలసవాదులు అని వాళ్లు ఈ దేశాన్ని విడిచిపెట్టి పోవాలని ముస్లింలను పాకిస్తాన్ వెళ్లాలని ఇలా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంటూ వచ్చింది. అందుకే ఈ దేశ ప్రజలు బిజెపికి కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు . ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు మద్దతు నితీష్ కుమార్ మద్దతు తోటి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత మొన్న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఒకే దేశం ఒకే ఎన్నికంటూ ఈ దేశంలో జెమినీ ఎన్నికలు రావాలని పార్లమెంట్లో బిల్లు తేవాలని చూసింది కానీ తగిన మెజార్టీ లభించనందున బిల్లును వాయిదా వేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రజల హక్కులను కాలరాల్చాలని చూస్తా ఉంది. అందుకు ప్రజలందరూ కూడా చైతన్యవంతులై ముందుకు సాగాలని బిజెపి కుట్రలను సాధనీయకుండా చేయాలని ఆయన అన్నారు. భిన్న మతాలు కలిగిన ఈ దేశం అందరిదీ భారతదేశం ఇక్కడ అందరికీ జీవించే హక్కు ఉంది ఎవరు ఎక్కడికి వెళ్లాల్సిన పనిలేదు అందరం భారతీయులమే అని చెప్పి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు, రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ హి మామ్, శీలం వీరబాబు, సోమ వరపు సుధీర్, నాయిని నరసింహారావు, రంగు హనుమంత చారి, షేక్ బాబు, మద్ది సత్యం, ఎర్ర మల్లికార్జున్, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సర్వజ్ఞలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం నగరంలో వి.డి. వోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నక్షత్రాల వెలుగులో, దేవదూతల ప్రకాశంలో, పశువుల పాకలో లోకాన్ని రక్షించటం కోసం, పాపాన్ని విమోచించటం కోసం రిక్తునిగా జన్మించిన యేసుక్రీస్తు జననం యావత్ ప్రపంచానికి శుభదినం. ఈ శుభదినాన్ని వి.డి.వోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో కళ్ళకు కట్టినట్లు సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్మహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు. పశువుల పాక, క్రిస్మస్ ట్రీలతో, నక్షత్రాలతో, దేవదూతల వేషధారణలతో చిన్నారులు ప్రాంగణమంత క్రీస్తు జన్మస్థలాన్ని తలపించేలా అలంకరించారు. చిన్నారులు శాంతాక్లాస్ వేషధారణ తో తోటి స్నేహితులకు బహుమతులు పంచారు. ప్రపంచదేశాలకు శాంతిసందేశం యిచ్చిన క్రీస్తు వేషధారణతో విద్యార్థులు శాంతి సందేశాన్ని తెలియజేసారు. క్రిస్మస్ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ సర్వమతాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సహనం, శాంతి, క్షమాగుణం, కరుణ అలవరచుకోవాలని, క్రీస్తు వలె శత్రువులను సహితం ప్రేమించే, క్షమించే గుణం కలిగి ఉండాలని విద్యార్థులకు సందేశమిచ్చారు. క్రిస్మస్ కేక్కు కట్చేసి చిన్నారులకు పంచారు. హాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. పాఠశాల డైరెక్టర్ నీలిమ, ఆర్.వి నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.






## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మాయందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి
- ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి
- ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు. ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్టేషన్ ఘనపూర్‌లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**
జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మార్కెట్ లో రైతులను ఘనంగా సన్మానించారు. మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ట్రేడర్లు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ తరపున రైతులకు మిఠాయిలు పంచి, వారి సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సన్మానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నదాతల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల పట్ల నిబద్ధతతో పనిచేస్తామన్నారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమ సమస్యలను వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని వారు తెలిపారు.



## ముప్పారం గ్రామంలో దుప్పట్ల పంపిణీ చేసిన ఈ69 తెలుగు గళం న్యూస్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈ69 తెలుగు గళం న్యూస్ ఆధ్వర్యంలో పేద దళిత వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సమాజ సేవ లక్ష్యంగా స్టేట్ బ్యూరో ఎండి సలీం, హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అనిల్ రాజ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ సయ్యద్ అఫ్జల్, ఎస్సై నరసింహారావు, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, గ్రామ కార్యదర్శి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ, చలి కాలంలో పేద ప్రజల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ69 తెలుగు గళం న్యూస్ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రసంశనీయమన్నారు. మానవతా దృక్పథంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకటరాజ్యం, గ్రామ యువకులు, వివిధ రాజకీయ, సామాజిక నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారికి ఈ69 రిపోర్టర్లు సన్మానం చేశారు.




## ఎన్ఎస్ యూఐ పోస్టర్ ఆవిష్కరించిన పోదెం వీరయ్య

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు:**
ఎన్ఎస్‌యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో జాయిన్ ఎన్ఎస్‌యూఐ పోస్టర్‌ను జిల్లా డిసిసీ అధ్యక్షుడు, తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనే దేశ అభివృద్ధికి నాంది అని పేర్కొన్నారు. ప్రశ్నించడం, నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అభివృద్ధి చేసుకోవచ్చని, నేటి అనేక నాయకులు విద్యార్థి సంఘాల ద్వారా ఎదిగిన వారేనని అన్నారు.విద్యార్థి సంఘాలలో ఎన్ఎస్‌యూఐకు ప్రత్యేక స్థానం ఉందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యతగా తీసుకుని ప్రతి సమస్యపై అవగాహనతో ముందుకు సాగుతున్నామన్నారు. విద్యార్థులలో రాజ్యాంగ స్ఫూర్తి, రాజకీయ అవగాహన పెంపొందించే దిశగా ఎన్ఎస్‌యూఐ పనిచేస్తుందని చెప్పారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సంక్రాంతి వరకు కాలువల్లో నీళ్లు చూడాలి

○ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని పంట పొలాలకు అవసరమైన నీటిని అందించేందుకు సంక్రాంతి వరకు కాలువల్లో నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. జనగామ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రబీ సీజన్‌లో పంటలకు నీటిని అందించేందుకు చేపట్టిన పనుల పురోగతిని తనిఖీ చేశారు.అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ రీఆర్గనైజేషన్ లోపభూయిష్టంగా ఉందని, ఇది అధికారుల పనితీరుపై ప్రతిఫలించుతోందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. అధికారులు తమ పరిధిలోని వివరాలపై స్పష్టత లేకుండా ఉన్నారని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

**ముఖ్య సూచనలు:**

- జనవరి 8 నాటికి కాలువల మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని, పంట పొలాలకు నీరు అందించేందుకు కార్యాచరణ వేగవంతం చేయాలని సూచించారు.
- మెయిన్ కెనాల్స్ మరియు డిస్ట్రిబ్యూటర్ల ద్వారా రిజర్వాయర్ల కింద ఉన్న అన్ని చెరువులను నింపే విధంగా నీటి నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు.
- జర్వాయర్లలో పేరుకుపోయిన సిల్ట్, చెత్తను తొలగించి నీటిని సమర్థంగా నిల్వచేయాలని పేర్కొన్నారు.
- అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, ధర్మసాగర్, నవాబుపేట, ఉప్పుగల్లు తదితర ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో పంట కాలువల నిర్వహణ, రబీ సీజన్‌కు సంబంధించి చేపట్టాల్సిన ముఖ్య కార్యక్రమాలపై దిశానిర్దేశం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, సీఈలు, డీఈలు, ఈఈలు, ఏఈలు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

---



## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా
# రైతు పూజా అభిషేకం

**జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు**

రాజోలి మండల కేంద్రంలో పరమపవిత్రమైనటువంటి తుంగభద్రా నది మధ్యలో ఉన్నటువంటి భక్త రామప్ప స్వామి దేవాలయం ప్రాంగణం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వాములు రైతులందరికీ చక్కటి పొలాలలో పాడి పంటలు రావాలంటే స్వామివారికి భక్తి శ్రద్ధతో పంచామృత అభిషేక కార్యక్రమాలు అష్టోత్తర శతనామాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి బృందం అంబా భవాని దేవాలయం పూజారి అయినటువంటి శాంతి కుమార్ శ్రీ భ్రమరాంబిక అడివేశ్వర స్వామి దేవాలయం పూజారి అయినటువంటి అడవి స్వామి శీను గురుస్వామి వీరేష్ స్వామి అయ్యప్ప స్వాములు గ్రామస్తులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

---



## యువత పివి చూపిన మార్గదర్శకాన్ని
# అవలంబించి సన్మార్గంలో నడవాలి

○ ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశం ప్రపంచంతో పోటీపడేలా కృషి చేశారు
○ నూతన ఆర్థిక విధానాల రూప శిల్పి, బహుభాషా కోవిదుడు, జ్ఞాన సంపదకు నిదర్శనం పివీ
○ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

యువత పివి చూపిన మార్గదర్శకాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గం బీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో పూర్వ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి పొన్నం ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ కి సంబంధించిన బిడ్డ, వారు అంత అత్యున్నత స్థానానికి ఎదగడానికి మన అందరికీ గర్వ కారణమని అన్నారు. పీవీ నరసింహారావు గారి జ్ఞాపకాన్ని ,వారు ఇచ్చిన మార్గదర్శకత్వం ఈనాటి యువత అవలంభించినట్లైతే అందరూ సన్మార్గంలో నడుస్తారన్నారు. బహుభాషా కోవిదుడు గా, అపార జ్ఞానంతో,అపార చాణక్యుడిగా రాజకీయంగా పదవులే తన వద్దకు వచ్చే విధంగా మౌనంగా ఉంటూనే ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామిక దేశమునకు మారుమూల ప్రాంతం నుండి భారత ప్రధాని కావడం మన అందరికీ గర్వ కారణమన్నారు.ఈరోజు ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగి ఇతర దేశాలతో నిల్బడడంలో ఆర్థిక సంస్కరణలు చేసిన ఘనుడు ,విదేశాంగ విధానం ,విద్యా వ్యవస్థ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు అనేకమైన సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు గారికి ఘన నివాళులు అర్పిస్తూన్ననని తెలిపారు.కుటుంబ సభ్యులందరూ కూడా మంచి సన్మాన మార్గంలో ఉన్నారు ,యువత ఆర్థిక సంస్కరణల్లో ఆయనను ఆదర్శంగా తీసుకుంటే విజయాలు సాధిస్తారని అన్నారు.వంగర గ్రామంలో నవోదయ స్కూల్ రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతన సంవత్సరం క్యాలెండర్ ను పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వాణిదేవి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, కమీషనర్ అఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, ఆర్డీఓ రాథోడ్ రమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్తలను,నాయకులను
# కంటికి రెప్పలాగా కాపాడుకుంటాం

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు:**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హనుమకొండలోని రాంనగర్ లో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరిస్తూ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని, కార్యకర్తలను నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు తెలియజేశారు.

---



## బలిజపల్లి గ్రామపంచాయతీ
# విలీనం వద్దంటూ గ్రామస్తుల రాస్తారోకో

○ ధర్నాతో ఇబ్బందులకు గురైన ప్రయాణికులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి గ్రామాన్ని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీలో విలీనం చేయొద్దు అంటూ గ్రామస్తులు రోడ్డుపై బేటాయించి రాస్తారోకో నిర్వహించారు, ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు గ్రామస్తులు రోడ్డుపై బేటాయించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంఘటన స్థలానికి వెంటనే పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి మరియు ఘనపూర్ ఎస్సై పోలీసులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. గత ప్రభుత్వంలో జంట గ్రామాలైన జంగమయ్య పల్లి గ్రామం నుండి బలిజపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు, దీంతో ఇరు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని అన్నారు.మళ్లీ గ్రామపంచాయతీలను ఒకటిగా చేసి రెండు గ్రామాల మధ్యన ఘర్షణ వాతావరణం చోటుచేసుకుందని తెలిపారు, బలిజపల్లి గ్రామపంచాయతీ యధావిధిగా కొనసాగించాలని రోడ్డుపై బెటాయించి రాస్తారోకో చేయడంతో దాదాపు మూడు గంటల సేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు, దీంతో అధికారులు దారి మళ్ళించారు సంఘటన స్థలంలో పోలీస్ శాఖ, తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ.. మీ సమస్యలను ఆర్డిఓ కలెక్టర్ లకు నివేదికల అందిస్తామన్నారు. అక్కడికి వచ్చిన వనపర్తి ఆర్డీవోతో విలీనం చేయమని ప్రకటన వచ్చేవరకు గ్రామస్తులు ధర్నాలు కొనసాగిస్తామని అన్నారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

**ఆర్డీవో సుబ్రహ్మణ్యం**

గ్రామపంచాయతీ విలీనం చేయొద్దు అంటూ ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లాస్థాయి అధికారులకు అందజేస్తామని వారి ఆదేశాల మేరకు నివేదిక అందజేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయంతి, గిరిజాదేవి, గ్రామ నాయకులు శశివర్ధన్ రెడ్డి, సతశిలా రెడ్డి,సంజీవ రెడ్డి, నాగరాజు ,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---



## నూతన జాతీయ విద్యా విధానాన్ని
# ఉపసంహరించుకోవాలి

○ ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**హనుమకొండ తెలంగాణ ముచ్చట్లు:**

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఫ్ డి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం వలన పేద బడుగు బలహీన వర్గాలు చదువుకు దూరమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి ఈ జాతీయ నూతన విద్యా విధానాల పేరు తో విద్యా కార్పొరేటికరణ కషాయికరణ చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందు అడుగులు వేస్తుంది కాబట్టి ఈ నూతన జాతీయ విద్యా విధానం వల్ల చాలా నష్టాలు ఏర్పడతాయి ఈ పేరుతోనే ఎస్ఎస్సి బోర్డు ఎత్తివేయడం జరుగుతుంది 5 + 3 + 3+ 4 అనే విధానం తీసుకొచ్చి విద్యను కషాయికరణ చేసే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వం చూస్తుంది కావున ఈ నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఈ విద్యార్థుల్లోకానికి ఎంతైనా ఉంది పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమే ధ్యేయంగా పన్నాగం పడుతుంది ఈ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ముసుగులో పాఠ్య పుస్తకాలలో మత బోధలు చేర్చి మనువాదాన్ని బోధిస్తున్నారు. విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై,ప్రైవేటు ,కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల,మత,లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్, ఫెలోషిప్స్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలంటే విద్యార్థి ఉద్యమాలను ఉదృతం చేయాలని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెంచిన కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళనకర ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాలకి హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, గుగులోత్ వినోద్, గట్టు సాయి బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---



## వెల్టూర్ చెరువు నుండి
# మోజర్ల చెరువుకు కాలువ ద్వారా నీళ్లు

○ హర్షం వ్యక్తం చేస్తున్న మోజర్ల రైతులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం లోని మోజర్ల గ్రామ రైతుల సమస్య వెల్టూరు చెరువు నుంచి మోజర్ల చెరువులోకి నీళ్లు అందించడం జరిగిందని వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మోజర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి తెలిపారు .కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రైతుల సమస్యను తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తుడి మేగా రెడ్డి రైతుల సమస్యకు వెంటనే స్పందించి వెల్టూరు చెరువు నుంచి మోజెర్ల 19 ప్యాకేజ్ లింక్ అప్ కాల్వవరకు అదే విందంగా మోజర్ల చెరువు వరకు పొక్కిలినర్ తో షెల్టు తీయించి మోజర్ల 19 ప్యాకేజి కాలువకు అడ్డు కట్ట వేసి మోజర్ల చెరువులోకి నీళ్ళు తీసుకురావడం జరుగుతుంది. ఇందుకు గాను గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ ,మోజర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, హరిచంద్ర రెడ్డి, సింగం శీను, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వడ్ల విజయ్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

---



## క్రిస్టమస్ పండగ ప్రేమ
# శాంతి సామరస్యానికి ప్రతీక

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో పాలకుర్తి మండల కేంద్రంలోని భషారత్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డిపాల్గొని కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ"విభిన్న మతాలకు పుట్టినిల్లు భారతదేశమని క్రిస్టియన్ సోదరులు ప్రేమ శాంతి సామరస్యానికి ప్రతీకలని వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం విద్య సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కొన్నారు.

క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయ పథకాలు ఆశ్రమాల అభివృద్ధి పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. క్రిస్టియన్ సోదరులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. విద్యారంగంలో అవకాశాలు స్కాలర్షిప్స్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ శాంతి మానవత్వంను పురస్కరించుకుంటుందన్నారుప్రజల మధ్య సామరస్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం సభ్యసమాజం మద్దతు తీసుకుంటుందని

ప్రతీ వ్యక్తి సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేస్తూ క్రిస్మస్ పండుగ సందేశాన్ని అందరితో పంచుకున్నారు. సమాజం అంతటా స్నేహసౌహార్థాలు విస్తరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి లావుడ్య మంజుల భాస్కర్ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ హమ్యా నాయిక్, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి సంచు సంతోష్ ధారావత్ సురేష్ ఈదులకంటి రవీందర్ రెడ్డి ముద్దసాని సురేష్ నల్ల శ్రీరామ్ అధికారులు పాస్టర్స్ క్రిస్టియన్ మత పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# ప్రెసిడెంట్ మస్క్ 'అవుతారా?' ట్రంప్ క్రేజీ ఆన్సర్!



తెలంగాణ ముచ్చట్లు

అమెరికా అధ్యక్షుడిగా రెండో సారి బాధ్యతలు చేపట్టనున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తన కార్యవర్గంలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. తాను తీసుకునే నిర్ణయాల్లో కూడా మస్క్ అభిప్రాయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. దీంతో అమెరికా తదుపరి అధ్యక్షుడు మస్క్ అవుతారా అని ప్రశ్నలు వెల్లువెత్తుతుండగా, ట్రంప్ తాజాగా స్పందించారు.

మస్క్ ప్రెసిడెంట్ కాలేరని ట్రంప్ తెలిపారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన తర్వాత తొలిసారి ఆరిజోనాలో ఏర్పాటు చేసిన రిపబ్లికన్ కాన్ఫరెన్స్‌లో ట్రంప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ప్రెసిడెంట్ మస్క్' అంటూ డెమోక్రాట్లు చేస్తున్న విమర్శలపై ఆయన స్పందించారు. "ఆయన (మస్క్) అధ్యక్షుడు కాలేరని నేను చెప్పగలను. ఎందుకో తెలుసా? ఆయన ఈ దేశంలో జన్మించలేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత అయిన మస్క్ దక్షిణాఫ్రికాలో జన్మించారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం, అధ్యక్ష పదవి చేపట్టబోయే వ్యక్తి అగ్రరాజ్యంలో జన్మించిన పౌరుడై ఉండాలి.

మరోవైపు, డొనాల్డ్ ట్రంప్ ఈసారి తన కార్యవర్గంలో భారత అమెరికన్లకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారు. ఇప్పటికే పలువురు భారత సంతతికి చెందిన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించిన ట్రంప్, తాజాగా తన పాలకవర్గంలో మరో భారత అమెరికన్ వ్యాపారవేత్తకు చోటు కల్పించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్ కృష్ణన్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

"వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీలో సీనియర్ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్ పనిచేయనున్నారు. వైట్‌హౌస్ ఏఐ క్రిప్టో జార్ డేవిడ్ ఒ. శాక్స్‌తో కలిసి ఆయన పని చేస్తారు. కృత్రిమ మేధతో అమెరికన్ నాయకత్వాన్ని మరింత ముందుకుతీసుకెళ్తారు" అని ట్రంప్ వెల్లడించారు. దీనికి శ్రీరామ్ కృష్ణన్ స్పందిస్తూ కాబోయే అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

తమిళనాడు రాజధాని చెన్నైలో జన్మించిన శ్రీరామ్ కృష్ణన్ అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 2007లో మైక్రోసాఫ్ట్‌లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా తన కెరీర్‌ను ఆరంభించారు. ఆ తర్వాత ఫేస్‌బుక్, యాహూ, ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్), స్నాప్ వంటి సంస్థలో పనిచేశారు. 2022లో ఎలాన్ మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేసిన సమయంలో కృష్ణన్ అక్కడే పనిచేశారు. ఆ సమయంలో సంస్థ తదుపరి సీఈఓగా కృష్ణన్‌ను నియమిస్తారనే ప్రచారం జరిగింది.



# ఇళ్లను ఢీకొట్టి కూలిన విమానం

**ఒక ఫ్యామిలీలోని 10మంది ప్రయాణికులు**

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

బ్రెజిల్‌లో విమాన ప్రమాదం జరిగింది. పర్యటకానికి ప్రసిద్ధిగాంచిన గ్రామాడో పట్టణంలో ఒక చిన్న పర్యాటకుల విమానం కూలిపోయింది. ఈ దుర్ఘటనలో పైలట్లతో సహా మొత్తం 10 మంది దుర్మరణం పాలయ్యారు. విమానం పడ్డ చోట మనుషులు ఉండటం వల్ల సుమారు 15 మందికి పైగా ప్రజలు గాయపడ్డట్లు బ్రెజిల్ సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ తెలిపింది. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వివరించింది.

అధికారుల సమాచారం ప్రకారం, విమానం ముందుగా ఒక చిమ్నీని తాకింది. అనంతరం ఒక భవనం రెండో అంతస్తును ఢీకొట్టి, చివరగా ఒక మొబైల్ ఫోన్‌ల దుకాణంపైన కూలిపోయింది. దీంతో అందులో ఉన్న ప్రయాణికులందరూ మృతి చెందారు. ప్రమాదానికి సాంకేతిక లోపమే కారణమా లేదా మరేమైనా కారణాలున్నాయా తెలియరాలేదు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా తెలిసింది. రియోగ్రాండే దో సుల్ రాష్ట్రం నుంచి సావోపాలో రాష్ట్రంలోని గ్రామాడో గ్రామానికి క్రిస్మస్ సెలవుల కోసం వెళ్తుండగా ఘటన జరిగింది.

**జర్మనీలో క్రిస్మస్ మార్కెట్‌పై ఉగ్రదాడి**

ఇటీవల తూర్పు జర్మనీలోని మాగ్డబగ్ నగరంలో క్రిస్మస్ కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న మార్కెట్‌లో ఒక కారు జనంపైకి దూసుకు పోగా ఐదుగురు మరణించారు. ఏడుగురు భారతీయులు సహా 200 మందికి పైగా గాయపడ్డారు. శుక్రవారం నాటి ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి అని అధికారులు తెలిపారు. దురాగతానికి కారకుడైన వ్యక్తిని సౌదీ అరేబియాకు చెందిన వైద్యుడు ఎ.తలేబ్(50)గా గుర్తించారు. కోపోద్రిక్తులైన ప్రజలు ఘటనా స్థలంలోనే అతడిని చితకబాదారు. అనంతరం పోలీసులు అరెస్టుచేశారు. తనను తాను మాజీ ముస్లింగా పేర్కొనే తలేబ్ ఎందుకు ఈ దురాగతానికి పాల్పడ్డాడన్నది ఇంకా స్పష్టం కాలేదు. ప్రతిరోజూ డజన్ల కొద్దీ ఇస్లాం వ్యతిరేక పోస్టులు పెట్టడం అతనికి అలవాటు. అతివాద జాతీయ పార్టీ అయిన ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ పార్టీకి అతడు మద్దతుదారు. తలేబ్ 2006 నుంచి జర్మనీలో నివాసం ఉంటున్నాడని, మాగ్డబగ్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న బెర్న్‌బగ్‌లో వైద్యుడిగా ప్రాక్టీస్ చేస్తున్నాడని సాక్సనీ అన్హాల్ట్ రాష్ట్ర అంతర్గత వ్యవహారాల మంత్రి తమారా జీష్‌చాంగ్ తెలిపారు. మాగ్డబగ్ దాడికి బాధ్యుడు ఒక్కడేనని, తనకు తెలిసినంతవరకూ నగరానికి మరే ముప్పు లేదని సాక్సనీ అన్హాల్ట్ రాష్ట్ర గవర్నర్ రీనర్ హేస్‌లాఫ్ విలేకరులకు తెలిపారు. ఎనిమిదేళ్ల క్రితం బెర్లిన్ నగరంలో రద్దీగా వున్న క్రిస్మస్ మార్కెట్‌పై ఒక ఇస్లామిక్ ఉగ్రవాది ట్రక్ నడిపి 13 మంది మృతికి కారకుడయ్యాడు.





## ఇకపై ఆ తరగతుల విద్యార్థులు

# మస్ట్‌గా పాస్ కావాల్సిందే!

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

పాఠశాల విద్యార్థులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'నో డిటెన్షన్' విధానాన్ని రద్దు చేసింది. అంటే 5, 8 తరగతుల విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా పాస్ కావాల్సి ఉంటుంది. ఉత్తీర్ణత సాధించని విద్యార్థలకు రెండు నెలల వ్యవధిలోగా మరోసారి పరీక్ష నిర్వహిస్తారు. ఆ ఎగ్జామ్స్‌లో పాస్ అయితే పై తరగతికి వెళ్లే అవకాశం ఉంటుంది.విద్యాహక్కు చట్టం 2019 సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. 'గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పరీక్షల్లో విద్యార్థులు పెయిల్ అయితే మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం ఇస్తారు. పరీక్ష ఫలితాలు ప్రకటించిన రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ ఆ పరీక్షలోనూ ఫెయిల్ అయితే మళ్లీ అదే తరగతిలో చదవాల్సి ఉంటుంది. అయితే ఎలిమెంటరీ విద్యా పూర్తయ్యే వరకు ఏ విద్యార్థిని బహిష్కరించకూడదు' అని కేంద్రం స్పష్టం చేసింది.అయితే ఈ నిబంధన కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మూడ వేల పాఠశాలలకు వర్తించనుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. 'ఇందులో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ ఉన్నాయి. ఈ నిబంధనను అమలు చేయడం అనేది రాష్ట్రాల వ్యక్తిగత నిర్ణయం. ఇప్పటికే దిల్లీతో సహా 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నాయి' అని ఉన్నతాధికారి చెప్పారు.



# 'షేక్ హసీనాను మాకు అప్పగించండి'

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:


మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని భారత్‌ను బంగ్లాదేశ్ కోరింది. అందుకోసం భారత్‌కు దౌత్యపరమైన లేఖను పంపినట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం వెల్లడించింది. న్యాయ ప్రక్రియలో భాగంగా హసీనాను విచారించేందుకు తిరిగి రప్పించాలని బంగ్లాదేశ్ కోరుకుంటుందని విదేశీ వ్యవహారాల సలహాదారుడు తౌహిద్ హొస్సేన్ వెల్లడించారు. ఈ మేరకు భారత ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాశామని తెలిపారు.మరోవైపు బంగ్లా హోంశాఖ కూడా హసీనాను రప్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని విదేశాంగ శాఖకు లేఖ రాశామని హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ పేర్కొన్నారు. వ్యక్తుల అప్పగింతకు సంబంధించి భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం ఉందని, దీని ప్రకారం హసీనాను స్వదేశానికి తిరిగి తీసుకురావచ్చని చెప్పారు.ఈ ఏడాది జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు బంగ్లాదేశ్‌లో జరిగిన మారణహోమం, హత్యలు, ఇతర నేరాల ఆరోపణలపై షేక్ హసీనా సహా ఆమె పార్టీ అవామీ లీగ్‌కు చెందిన అగ్ర నాయకులు 45 మందిపై ఇప్పటికే అరెస్టు వారెంట్ జారీ అయింది. తమ ఎదుట హాజరుపరచాలని ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ICT) ఇప్పటికే ఆదేశించింది. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో హసీనా తన పదవికి రాజీనామా చేసి ఈ ఏడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి భారత్‌లోనే ఆమె ఆశ్రయం పొందుతున్నారు.



# ఒకటిన్నరేళ్లలో 10లక్షల జాబ్స్

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

ఏడాదిన్నర కాలంలో తమ ప్రభుత్వం యువతకు దాదాపు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని, ఇది ఒక భారీ రికార్డు అని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇంతకు ముందు ఏ ప్రభుత్వ హయాంలో ఇలా 'మిషన్ మోడ్'లో ఉద్యోగ కల్పన జరగలేదని విమర్శించారు. దేశంలోని యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా ఉపయోగించుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని తెలిపారు.ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం ద్వారానే సాధ్యమని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా కొత్తగా నియమితులైన 71వేల మంది ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం అందించారు. వారికి శుభాకాంక్షలు చెబుతూ యువతను ఉద్దేశించి మాట్లాడారు."రోజ్‌గార్ మేళా ద్వారా మేం నిరంతరం కృషి చేస్తున్నాం. నేడు 71,000 మందికి పైగా యువత కొత్త ఉద్యోగులుగా నియమితులయ్యారు. గత 1.5 సంవత్సరాల్లో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను అందించింది. ఇది ఒక భారీ రికార్డు. నిజాయితీ, పారదర్శకతతో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందుతున్నారు" అని మోదీ తెలిపారు."2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. మేం ఆ ప్రతిజ్ఞను విశ్వసిస్తున్నాం. ఎందుకంటే దేశంలోని ప్రతి విధానం, నిర్ణయంలో ప్రతిభావంతులైన యువత పాత్ర ఉంది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి ఒక్కటి యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించిన కార్యక్రమాలే" అని ప్రధాని మోదీ చెప్పారు.జాబ్ రిక్రూట్‌మెంట్‌లో అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారని పేర్కొన్న మోదీ, వారు ప్రతి రంగంలో స్వయం ప్రతిపత్తిని సాధించడం తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలకు 26 వారాల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి కెరీర్‌లో ఎంతో దోహదపడిందని చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లల్లో మహిళలే ఎక్కువ మంది యజమానులని ఆయన వెల్లడించారు.



# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో విలేజ్ ఫెయిర్

బోడుప్పల్ ,తెలంగాణ ముచ్చట్లు

డిసెంబర్ 21న కీసరలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన జంగిల్ పేస్ట్ విలేజ్ ఫెయిర్ వాతావరణాన్ని సృష్టించింది. ఈ వేడుకకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ చే ప్రారంభించబడిన విజన్ రిహాబిలిటేషన్ తో పాఠశాల సహకరించింది. ఇందులో భాగంగా థాంక్స్ గివింగ్ స్ఫూర్తితో, వికలాంగు పిల్లలతో తయారుచేసిన జనపనార సంచులను విక్రయించారు. మెరిసే క్రిస్మస్ చెట్టు మరియు పండుగా అలంకరణలతో అందంగా అలంకరించబడిన వేదిక ఆనందం మరియు ఐక్యత యొక్క స్ఫూర్తితో ఏసుక్రీస్తు జననం సందర్భంగా విద్యార్థులు ఎరుపు తెలుపు రంగుల దుస్తులు ధరించి శాంతికి ప్రతికగా నిలిచారు. కార్నివాల్ సెటప్ లో ఒంటె సవారీలు, రింగ్ టాస్, ఫుడ్ స్టాల్స్ వంటి ఆకర్షణీయమైన కార్యకలాపాలున్నాయి తల్లిదండ్రులు, విద్యార్థులు, సందర్శకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.



# బోరుబావిలో పడ్డ మూడేళ్ల చిన్నారి

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

రాజస్థాన్‌లో మూడేళ్ల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు 150 అడుగుల లోతు ఉన్న బోరుబావిలో పడింది. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్ ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రాజస్థాన్‌లో బోరుబావులు చిన్నారులను మింగేస్తున్నాయి!. ఇటీవల 175 అడుగుల లోతు ఉన్న బోరుబావిలో పడిన 5 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మరవకముందే, అలాంటి మరో ఘటన జరిగింది. కౌట్‌పూతలోబహ్‌రోడ్ జిల్లాలో మూడేళ్ల చిన్నారి తన తండ్రి పొలంలో ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు 150 అడుగుల లోతు ఉన్న బోరుబావిలో పడింది. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్, జేసీబీలతో ఘటనాస్థలికి చేరుకున్నట్లు డీఎస్పీ రాజేంద్ర బుర్దకు తెలిపారు. ప్రస్తుతం బాలికకు ఆక్సిజన్‌ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక బాలిక కదలికలను కెమెరా ద్వారా పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఆ బోరుబావిని బాలికి తండ్రి భూప్ సింగ్ జాట్ కొద్ది రోజుల క్రితమే తవ్వించినట్లు స్థానికులు తెలిపారు. అంతకుముందు పరిశ్రమల శాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ అధికారులతో మాట్లాడారు. బాలికను త్వరగా రక్షించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బోరుబావుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని రాజస్థాన్ పోలీసులు ఎక్స్ వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎండిపోయిన బావులు, బోరుబావులు ప్రజలకు ప్రమాదకరమని తెలిపారు. ఎక్కడైనా ఓపెన్ బోర్‌వెల్ లేదా ఎండిపోయిన బావిని చూస్తే ఎస్‌డీఆర్‌ఎఫ్ హెల్ప్‌లైన్ 01412759903 లేదా 8764873114కు తెలియజేయాలని తెలిపారు.




# NHRC ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి వి రామసుబ్రమణ్యం నియామకం

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యం జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 1న అప్పటి N.H.R.C ఛైర్మన్ జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్ర పదవీ విరమణ చేసిన నేపథ్యంలో రాష్ట్రపతి ఈ నియామకాన్ని చేపట్టారు. నాటి నుంచి ఇప్పటి వరకూ N.H.R.C సభ్యురాలు విజయభారతి సయానీ తాత్కాలిక ఛైర్మన్‌గా ఆ పదవిలో కొనసాగారు.N.H.R.C చేపట్టనున్న జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యం న్యాయవిద్యను మద్రాస్ న్యాయ కళాశాలలో పూర్తి చేశారు. మద్రాస్ హైకోర్టులో సుమారు 23 ఏళ్లు ప్రాక్టీస్ చేసిన జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యం, అనంతరం మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 జనవరి 1 నుంచి తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తిగా కొనసాగిన ఆయన అదే ఏడాది జూన్ 22న హిమాచల్ ప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తిగా సెప్టెంబర్ 23న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జూన్ 29న జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యం పదవి విరమణ చేశారు.



# డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.12కోట్లు లూటీ

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ఓ టెకీ డిజిటల్ అరెస్ట్ అయ్యి రూ.11.8 కోట్లు పోగొట్టుకున్నాడు. పోలీసు అధికారులమని నమ్మించిన మోసగాళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు భారీ మొత్తంలో టోకరా వేశారు. చివరికి తాను మోసపోయానని తెలుసుకున్న 39 ఏళ్ల బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**ఇదీ జరిగింది**

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నవంబర్ 25 నుంచి డిసెంబర్ 12 మధ్య ఈ మోసం జరిగింది. నవంబర్ 11న టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) అధికారినంటూ ఓ వ్యక్తి బాధితుడికి కాల్ చేశాడు. తన ఆధార్ కార్డుతో అనుసంధామైన సిమ్‌ను చట్టవ్యతిరేక వాణిజ్య ప్రకటనలకు, వేధింపులకు గురిచేయడానికి ఉపయోగించారని బాధితుడికి మోసగాడు చెప్పాడు. ఇదే విషయంపై ముంబయిలోని కొలాబ సైబర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని బెదిరించాడు. ఆ తర్వాత మరో వ్యక్తి బాధితుడికి కాల్ చేసి స్కైప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోమన్నాడు. అనంతరం ముంబయి పోలీసుల లాగా డ్రెస్ వేసుకున్న మరో వ్యక్తి వీడియో కాల్ చేశాడు. 'మీ ఆధార్ కార్డు ఉపయోగించి ఓ వ్యాపారి బ్యాంక్ ఖాతా ఓపెన్ చేశాడు. దాని ద్వారా రూ.6కోట్ల లావాదేవీలు జరిపాడు. మనీ లాండరింగ్‌కు ఆ బ్యాంకు అకౌంట్‌ను ఉపయోగించారు' అని వీడియో కాల్‌లో బాధితుడిని భయపెట్టాడు. అంతేకాకుండా ఈ విషయాన్ని రహస్యంగా ఉంచకపోతే, దర్యాప్తునకు సహకరించకపోతే అరెస్ట్ చేస్తామని బెదిరించాడు.

నవంబర్ 25న పోలీసు డ్రెస్ వేసుకున్న మరో వ్యక్తి బాధితుడికి స్కైప్‌లో కాల్ చేశాడు. 'కేసు పెద్ద కోర్టులో ఉంది, మేము చెప్పిన విధంగా నడుచుకోకపోతే నీ కుటుంబాన్ని మొత్తం అరెస్ట్ చేస్తాం' అని బెదిరించాడు. అలా ఒకరి తర్వాత ఒకరు ఫోన్ చేసుకుంటూ బాధితుడిని భయాందోళనలకు గురి చేశారు.

ఆర్‌బీఐ మార్గదర్శకాలను వల్లెవేస్తూ బాధితుడిని భయపెట్టారు. అకౌంట్ వెరిఫికేషన్ అని నమ్మించి ఓ బ్యాంక్ అకౌంట్‌కు డబ్బులు పంపించమన్నారు. అలా చేయకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో భయపడిపోయిన బాధితుడు క్రమంగా సైబర్ మోసగాళ్లకు మొత్తం రూ.11.8 కోట్లు పంపించాడు. అంతటితో ఆగని సైబర్ నేరగాళ్లు ఇంకా డబ్బులు డిమాండ్ చేస్తుండటం వల్ల తాను మోసపోయానని బాధితుడు గ్రహించాడు. అనంతరం పోలీసులు ఫిర్యాదు చేశాడు.

బాధితుడు ఫిర్యాదు ఆధారంగా ఐటీ చట్టం, బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# చీరలో ఐశ్వర్య ట్రెండీ లుక్.. అందానికి ఫిదా




ఐశ్వర్య తెలుగులో డియర్ కామ్రేడ్, టక్ జగదీశ్, కౌసల్య కృష్ణమూర్తి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.తన సింప్లిసిటీ, నటన, అభినయంతో గర్ల్ నెక్స్ట్ డోర్ అన్నట్లుగా మారిపోయింది.ఈ ముద్దుగుమ్మ ఓ వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నెట్టింట తన అందాలతో ఆకట్టుకుంటుందితాజాగా ఐశ్వర్య పేస్టల్ బ్లూ శారీలో ఐశ్వర్య షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఈ ఫొటోల్లో ఐశ్వర్య స్టన్నింగ్ లుక్స్ కుర్రాళ్లను ఫిదా చేస్తున్నాయి. సాంప్రదాయ చీరకు స్లీవ్ లెస్ బ్లౌజ్ జోడించి లుక్ స్టైలిష్ గా కనిపించేలా చేసింది. పెద్ద చెవి బుట్టలు, లేయర్డ్ నెక్ సెట్ ఐశ్వర్య అందాన్ని మరింత పెంచాయి



# రామోజీ ఫిల్మ్ సిటీలో సంక్రాంతి పాట

సంక్రాంతికి వస్తున్నాం'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు వెంకటేశ్. అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలు. రాజేంద్రప్రసాద్, సాయికుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో చిత్రీకరణ చేసుకుంటోంది. దీనిలో భాగంగా నాయకానాయికలపై సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాగే ప్రత్యేక గీతాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చగా.. భాను మాస్టర్ నృత్యరీతులందిస్తున్నారు. ముక్కోణపు క్రైమ్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేశ్, మాజీ ప్రేయసిగా మీనాక్షి నటిస్తున్నారు. ఈ సినిమా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి కూర్పు: తమ్మిరాజు, ఛాయాగ్రహణం: సమీర్ రెడ్డి.

## sports స్పోర్ట్స్



# బుమ్రా 6 తీస్తే.. స్మిత్ 191 కొడితే..!



బోర్డర్ గావస్కర్ ట్రోఫీ లో భాగంగా బాక్సింగ్ డే టెస్టు కు టీమ్ఇండియా, ఆస్ట్రేలియా సిద్ధమవుతున్నాయి. ఇరు జట్ల ఆటగాళ్ల ముందు పలు రికార్డులు ఊరిస్తున్నాయి. ముఖ్యంగా టీమ్ఇండియా స్టార్ పేసర్ బుమ్రా, ఆసీస్ సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ముందు కీలక లక్ష్యాలు ఉన్నాయి. ఈ టోర్నీలో టీమ్ఇండియా పేస్ దళాన్ని ముందుండి నడిపిస్తున్న బుమ్రా మరో ఆరు వికెట్లు తీస్తే 200 టెస్టు వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో చేరుతాడు. ఇప్పటి వరకూ ఈ జాబితాలో ఐదుగురు భారత పేసర్లు మాత్రమే ఉన్నారు. కపిల్ దేవ్, ఇషాంత్ శర్మ, జవగళ్ శ్రీనాథ్, జహీర్ ఖాన్, మహ్మద్ షమీ మాత్రమే ఈ ఘనత సాధించారు. మొత్తంగా 11 మంది భారత బౌలర్లు ఈ మైలురాయికి చేరుకున్నారు. ఇక ఈ టోర్నీలో అద్భుతంగా రాణిస్తున్న బుమ్రా.. ఈ రికార్డుకు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఆసీస్ సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ముందు మరో రికార్డు ఉంది. ఇంకో 191 పరుగులు చేస్తే.. టెస్టుల్లో పది వేల పరుగులు చేసిన వారి జాబితాలో చేరనున్నాడు. ఈ ఘనత సాధిస్తే.. నాలుగో ఆస్ట్రేలియా బ్యాటర్‌గా అతడు అవతారమెత్తనున్నాడు. ఆ జట్టు నుంచి అలన్ బోర్డర్, స్టీవ్ వా, రికీ పాంటింగ్ మాత్రమే ఈ జాబితాలో ఉన్నారు. ఇక మూడో టెస్టులో ట్రావిస్ హెడ్‌తోపాటు సెంచరీ నమోదు చేసిన స్మిత్‌కు ఈ మైలురాయి చేరుకోవడం సులువే. మరోవైపు 2014లో ఇదే మెల్‌బోర్న్ మైదానంలో స్మిత్ భారత్‌పై 192 పరుగులు చేసి ఆ టెస్టు డ్రా కావడంలో కీలకంగా నిలిచాడు.

ప్రఖ్యాత మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదిక గా డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. బాక్సింగ్ డే టెస్టుగా పిలుచుకునే ఈ మ్యాచ్‌లో విజయం ఇరు జట్లకూ ఎంతో కీలకం. ఇప్పటికే ఇరు జట్లు 1-1తో సమంగా ఉన్నాయి. మూడో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే.



## బాక్సింగ్ డే టెస్టు..

# భారత్ మూడోసారి సత్తా చాటేనా?

బోర్డర్ గావస్కర్ ట్రోఫీ లో కీలకమైన బాక్సింగ్ డే టెస్టు కు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1-1తో ఇరు జట్లు సమంగా ఉన్న ఈ సిరీస్‌లో.. డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ టెస్టులో టీమ్ఇండియాకు విజయం ఎంతో అవసరం. గత రెండు బాక్సింగ్ డే టెస్టుల్లో విజయం సాధించిన టీమ్ఇండియా మరోసారి సత్తా చాటాలి. మరి ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టు లో ఇప్పటివరకూ భారత్ రికార్డులు ఎలా ఉన్నాయో చూద్దాం..ఇప్పటివరకూ భారత్ ఆస్ట్రేలియాతో 9 బాక్సింగ్ డే టెస్టుల్లో ఆడగా మిశ్రమ ఫలితాలే లభించాయి. ఇందులో రెండింట్లో మాత్రమే టీమ్ ఇండియా గెలవగా.. ఐదింట్లో ఆసీస్ విజయాలు నమోదు చేసింది. రెండు డ్రాగా ముగిశాయి.1985లో తొలిసారిగా భారత్, ఆస్ట్రేలియా తలపడగా.. ఆ మ్యాచ్ డ్రాగా తేలింది. ఆ తర్వాత జరిగిన ఐదు టెస్టుల్లో ఆసీస్‌దే గెలుపు. 2014లో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.2018లో విరాట్ కోహ్లీ నేతృత్వంలో.. బాక్సింగ్ డే టెస్టులో భారత్‌కు తొలిసారి విజయం లభించింది. 2020లో అజింక్యా రహానె కెప్టెన్సీలో మరోసారి భారత్ సత్తా చాటింది.

8 వికెట్ల తేడాతో ప్రత్యర్థిపై ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో రహానె అద్భుత శతకం(112)తో రాణించాడు. ఇక మెల్‌బోర్న్ వేదికగా భారత్ మొత్తం 14 టెస్టులు ఆడగా.. నాలుగు విజయాలు నమోదు చేసింది. రెండు డ్రాలు, ఎనిమిది అపజయాలు ఉన్నాయి.మెల్‌బోర్న్ వైదికపై ఆస్ట్రేలియాతో జరిగన గత రెండు బాక్సింగ్ డే టెస్టుల్లో భారతే విజయం సాధించింది. ప్రస్తుత బోర్డర్ గావస్కర్ ట్రోఫీ కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో మరోసారి భారత్ సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.ఇక మొత్తంగా అన్ని జట్లతో కలిసి భారత్.. 18 బాక్సింగ్ డే టెస్టులు ఆడింది. ఇందులో 4 విజయాలు, మూడు డ్రాలు ఉన్నాయి.


Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in